# శంకరయ్య మేష్టారు

రచన :
శ్రీ రాజేంద్ర

శంకరయ్య ఆచిన్న హోటల్లో కాఫీత్రాగి లేచారు, శంకరయ్య ముఖంలో తృప్తిగోచరి స్తోంది. కాఫీ త్రాగడంమూలంగా కలిగిన తృప్తికాదది. ఏదో ఆలోచన తట్టింది శంక రయ్యకు.

శంకరయ్య ఆవూళ్లో ఒక ఎలిమెంటరీ స్కూల్లో మేష్టారుగా వుంటున్నాడు. చాలీ చాలని జీతం. ఇరవైయేళ్ల యువకుడికి, పన్నెండేళ్ళ అబ్బాయి పాతషర్టు ఇచ్చివేసుకో మనంది. ఎల్లా వేసుకొంటాడు? అలాంటి బ్రతుకు శంకరయ్య బ్రతుకు. అలాగా శంక రయ్య మేష్టారుకూడా చాలీచాలని జీతంతో ఎలాగో సర్దుకోవాలి? పదేళ్లుగా సర్దుకొచ్చాడు అలాగే కేవలం జీతంతోకాదు. భార్యనగలు, పిత్రార్జితమైన పొలాలూ అన్నీ హరించి పోయాయి ఆ సర్దుకోవడంలో.

శంకరయ్యకు ఎప్పుడయినా మంచి ఆలో చన కలిగితే, దాన్ని, వెంటనే, ఏమిత్రుడికో చెప్పి సంతోషిస్తాడు. హోటలు విడిచిందే వినోదరావు కనిపించాడు శంకరయ్యకు.

"మిష్టర్ వినోదరావ్‌గారూ....కొంచం ఇలావస్తారా" అని దగ్గరికి పిలిచాడు.

"ఆ...ఏవండీ విశేషాలు" అంటూ దగ్గరికొచ్చాడు మిత్రుడు వినోదరావు.

"ఏంలేదు ఒక ఆలోచన తట్టిందండీ? మీతో చెప్పిచూద్దామని అంతే" అన్నాడు పంతులు.

"చెప్పండి చూద్దాం" ఆత్రుత కనబర చేడు రావు.

"నేనూ...ఒకహోటలు .... అంటే చిన్న దిగా పెడుదామను కొంటున్నానండీ" సంకో చిస్తూ, వివరించాడు, తన నిర్ణయాన్ని శంక రయ్య మేష్టారుగారు.

"భేష్...మీరా పంతులుగారూ" అన్నాడు మిత్రుడు వినోదరావు.

"నేనే నండీ. ఏంచేస్తాను చెప్పండీ? వచ్చే జీతం ఏమాత్రం చాలడంలేదు. చాల ఇబ్బం దిగా వుంది, కనీసం రోజుకోపూట తిండికి, పిల్లలకు బట్టలకయినా చాలనిజీతం ఏంజీత మండీ! మావాడికీ దండులో కొలువన్నట్లు ఏం ఉద్యోగమండీ ఇది. భావిభారత నిర్మాతలను చక్కగా తీర్చి దిద్దాలటమేము. దిద్దుతున్నాము కూడా శక్తివంచనలేకుండా అయితే మా కడు పులు దహించుకపోతుంటే, నోటినుంచి మాట ఎలా పెకలివస్తుంది చెప్పండీ. అదంతా ఎం దుకు లెండి....అంచేత మొదట హోటలని లేకపోయినా, ఒక టీ అంగడిఅని...పెడు తాను. తర్వాత చూద్దాం. ఆ డైమండ్ కేఫ్ ప్రొప్రయిటర్ మనముందు 'టీ' అంగడి లోనే కదండీ వున్నాడు. ఇప్పుడు పెద్ద హోటలు తెరిచేశాడుగానీ...కనకా ఏమం టారు వినోదరావుగారూ...నా ఆలోచన మం చిదే నంటారా?" ఉపన్యాసం ఆగింది:

వినోదరావుగారు రెండు నిముషాలు ఆలోచించారు——

"ఇలాంటిపని మీలాంటివారు చేయదగింది కాదుకానీ, మీరు బాగా ఆలోచించి, మీ పరిస్థితులన్నిటినీ సింహావలోకనం చేసుకొని, ఈ నిశ్చయానికి వచ్చివుంటారు. కనక హోటలు పెట్టింది మీశక్త్యానుసారం (తాము తమ మిత్రులు!) సహకరించడానికి సంసిద్ధులం" అని సెలవిచ్చాడు వినోదరావు.

మరో పదిరోజులకు అదే స్కూలుకు ఎదురుగావున్న మైదానంలో ఒక షెడ్డు వేయబడింది. ఆ షెడ్డులో ఒకచిన్న (శుభ్రమైన) కాఫీ హోటలు వెలసింది.

క్రమశః పంతులుగారిలో కళ హెచ్చింది. మొదట్లో పంతులుగారే సర్వింగు, మేనేజిమెంటూకూడా చూసుకొనేవారు. ఇప్పుడు ముగ్గురు సర్వర్లు. లోపల ముందు భార్య వంటలు చేసేది. ఇప్పుడు అందుకు ప్రత్యేకం 'అయ్యరు' ఒకాయన నియమింపబడ్డాడు:

శంకరయ్య హోటలు దినదిన ప్రవర్ధమానమై, భార్యా బిడ్డలు సుఖపడుదురుగాక!


31,000 టాన్సిల్సు కేసులకుపైగా నయము చేయబడినవి

**Tonsillitis? Operation will ruin her voice**




Available at all chemists or write direct to

Surgical removal of the 'Tonsils' has often spoiled the sweetness of the voice. Try this safe cure which won't affect the voice.

'Tonsinol' pills taken internally and throat painted with the special 'Tonsinol' solution cures the enlarged and septic tonsils permanently. No relapses. Many doctors have acclaimed it as the most radical treatment.

Try 'Tonsinol' before you resort to surgical operation.

**TONSINOL**

**CURES ENLARGED AND SEPTIC TONSILS WITHOUT OPERATION.**

40 days' course Rs. 9/-
20 days' course Rs. 5/-

**TONSINOL LABORATORY**
53, Govindappa Naick St., G. T. Madras 1.

అన్ని మందుల షాపులోను దొరకును

SISTA'S TL-3

20 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

టాన్సినాల్

గొంతు కండలను ఆపరేషన్ లేకయే శాశ్వతముగా మాన్పును.

40 రోజులకు 9-0-0
20 రోజులకు 5-0-0

నాష్రినాల్

ముక్కులో కండలు మొదలైన వ్యాధులను ఆపరేషను లేకుండ నయము చేయును.

పెద్ద బుడ్డి 4-8-0
చిన్న బుడ్డి 2-8-0

వి. పి. చార్జీ నేరు ఆర్డరుతో అర్ధసొమ్ము అడ్వాన్సుగా పంపాలి.

డాక్టర్ డి. అప్పారావు, ఎల్. ఐ. ఎమ్. (రిజిష్టర్డు.)
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్ప నాయక్ వీధి, మదరాసు-1.